Reg. No. 757.

అభినవసరస్వతి

యువనోక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 13	1921 సం॥ మే.	సంచిక 5

విషయములు

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు.

1 రామసింహుగారు, నెల్లుట్ల పాపురపు సంస్థానము మేనేజరు, నెల్లుట్ల.
2 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
3 కొత్తా సూర్యనారాయణరావుగారు, మర్చెంటు, బెజవాడ.
4 బాగలమూడి కుప్పస్వామి నాయుడుగారు, కారంచేడు.
5 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
6 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
7 గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకొండూరు.
8 కందుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఊర్లాం.

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 చింతలపాటి యజ్ఞయ్యగారు, మర్చెంటు, బెజవాడ.
3 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్లూరు సివారు.
6 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజాంపాడు.
7 నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.
8 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
9 పంచాయతి సంఘమువారు, పిడుగురాళ్ల.
10 ఏలేశ్వరం వెంకటరత్నంగారు, మర్చెంటు, బెజవాడ.
11 ఎనమండ్ర లక్ష్మీనరసింహంగారు, మర్చెంటు, బెజవాడ.
12 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
13 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
14 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
15 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
16 రాచకొండ వెంకటరామయ్యగారు, మర్చెంటు, వినుకొండ.
17 మెదరు శివన్‌రావు దేశముఖుగారు, నల్లబల్లి.
18 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, కారుమూరు.
19 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయిన్‌స్పెక్టరు, తాడేపల్లి
20 నారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.
21 దేమె రాజారాంబావగారు ఇనాందారు, నోముకొండ.

అభినవసరస్వతి

సంపుటము ౧౩ { జానపాము, దుర్మతి సం॥ వైశాఖ మాసము. { సంచిక ౫.

గాంధి సచ్చారిత్రము.

పత్రికలును బట్టణములును బల్లెలును నివి యవి యననేల భారతభూమి యంతయును బాశ్చాత్యప్రభుత్వమువలనఁ బ్రణాశితపరితృప్తియై ప్రజాస్వామ్యమును బడయుకోర్కెని బనిచేయుచున్నయది. ఇంతవఱకును బ్రభువులనే ప్రార్థించి ప్రాప్తరాజ్యాలు కావలెనని ప్రయత్నించిరికాని భారతీయులకును దమకును హస్తిమశకాంతరము కలదను నభిప్రాయముతో నాంగ్లేయు లద్దాని నస్మదధీనముచేసియో యనుకూలసంస్కరణములనేని కావించియో మాటదక్కించుకొనక మీఁదుమిక్కిలి సకలదేశవ్యథాకరములగు చండశాసనములఁగూడఁ గావించుటయు ధర్మనిరతులును సత్త్వప్రధానులును నిరాయుధులును నగు భారతీయులు వేఱుత్రోవలేమి నసహాయోద్యమము నవలంబించిరి. అసహాయోద్యమ మిప్పట్ల నందఱిచే ననుభూయమానమగుటయేకాక యేతదవ్యవహితపూర్వమాసపత్రికయందుఁ గొంతవఱకుఁ బ్రకటింపఁబడికూడ నున్నయది. ఏతదుద్యమ నిర్మాణమునకు మూలపురుషుఁడైన శ్రీగాంధిమహాత్ముఁడు కేవలప్రాకృతజ్ఞాన శూన్యుఁడగు వేనిహృదమునసోతప్ప భరతఖండమందలి తక్కటిప్రజ లందఱిహృదయంబులను బ్రతిక్షణమును బాదుకొనియున్నవాఁడు. యుగాంతరముల భగవదవతారములగు రామకృష్ణాదులును గలియుగాదిని భగవదంశసంభూతులగు శంకరరామానుజాదులును భక్తులయొక్కయుఁ బండితులయొక్కయు డెందములమాత్రమే సర్వదాయుండఁగలిగిరికాని మహాత్ముఁడు పండితపామరుల యందఱిహృదయంబులను నధిష్ఠించియున్నవాఁడు. కనుకనే పెక్కండ్రిమ్మహాత్ము నొక యవతారపురు

షునిగా భావించి ప్రకటించుచున్న వారు. బిసెంటమ్మగారీ యభిప్రాయముల ఖండించుచు భగవదవతారము గాకుసికికి స్థూలసూత్రవినిర్మితములును మార్దవరహితములును నగు మలినవసనముల ధరించుటయే కారణముగాఁ జూపించిరి. అందులకుఁ గృష్ణ జాలవఱకుఁ దగుసమాధాన మిచ్చియేయున్నది. శ్లో॥ యద్యద్విభూతి మత్సత్వం శ్రీమదూర్జితమేవవా, తత్తదేవావగచ్ఛత్వం మమతేజోంశ సంభవం॥ అను గీతా వాక్యముచే శ్రీకృష్ణభగవానులు విభూతిమంతముగాని యుత్సాహోపేతముగాని యైయున్న ప్రతివస్తువును నస్మదేకదేశసంభవమని చెప్పియున్న మేఱకీమహాత్ముఁ డొక్కింతయుఁ దిసిపోవువాఁడు కాఁడు కావున బిసెంటమ్మగారుగాని మఱియొక్కరుకాని యిందువిషయమున శంకించు టనవసరము.

ఈశ్లోకమందలి యైశ్వర్యార్థకమగు విభూతిమత్వవిశేషణమును బట్టి కాఁబోలు బిసెంటమ్మగారీశ్వరావతార మెప్పుడును "ధగద్ధగాయమానముగ నుండు" నని వాదించుచున్నవారు. "విభూతిర్భూతిరైశ్వర్య"మను నిఘంటువుద్వారమున విభూతిశబ్దార్థ మైశ్వర్యమైనను" అణిమా మహిమా చైవ గరిమా లఘిమాతథా, ప్రాప్తిః ప్రాకామ్యమీశత్వం వశిత్వం చాష్టభూతయః "యను క్రిందిశ్లోకముచేనది యణుత్వ మహత్వ గురుత్వ లఘుత్వాదిరూపమైన విజాతీయైశ్వర్యముగాని మహామూల్యములగు మాల్యాంబరాదిధారణము గాదు-"మునీనామప్యహం వ్యాసః,మహర్షీణాం భృగురహం, దేవర్షీణాంచ నారదః రుద్రాణాం శంకరశ్చాస్మి"అను శ్లోకపాదములచేఁ జెప్పబడినవా రేతాదృగైశ్వర్యవంతులే యైయుండిరి- ఆ భృగుపారాశరనారదాదులు నారచీరలుగట్టి వాతాంబుపర్ణాశనులై కదా దేహయాత్ర నడపియుండిరి-శంకరుఁడు దిగంబరుఁడై శ్మశానవాటికయందే కదా సర్వదావసించుటదిగంబరుఁడైననేమి శ్మశానవాసియైననేమి భిక్షాటకుఁడైననేమి యాతనియందలి తేజస్సు స్వారాధకుల సమిత్తైశ్వర్యవంతులఁ జేయఁజాలియున్నయది. చూడుఁడు. శ్లో॥ యద్వారి మత్తమాతంగా వాయువేగాస్తురం

గమాః, పూర్ణేందువదనానార్య శ్శివపూజావిధేః ఫలం॥ మదపుష్టేనుఁ గులును వాయువేగముగల గుఱ్ఱంబులును జంద్రవదనలగు చెలువలును ద్వారమున నుండఁగలుగుట శివపూజాఫలమని దీనియర్థము. శ్వపాకికిఁ బుట్టిన శక్తిసూనుఁడును బల్లెదానికిఁబుట్టిన పారాశర్యుఁడునే బ్రాహ్మణులై యుండ మిగుల శుచిత్వముగలిగి యోఁదుమిక్కిలి వేదాధ్యయనముఁగూడఁ జేయఁగఁదంగిన మే మేల బ్రాహ్మణులము కాఁగూడదని పత్రికలు వ్రాసెడి బ్రాహ్మణేతరులు వ్రాలెబిసెంటమ్మయు భ్రమింపసాగెను. శంకరాచార్యులు వ్రాలె సహాయనిరాకరణవశమున స్వాశ్రితుల స్వరాజ్యభాగులఁ జేయఁగలిగిన గాంధిగారును నీశ్వరతేజోంశ సంభవులని చెప్పుట యెంతయు ననాక్షేపణీయము. ఇంగ్లాండు వారే గాంధిగారినిగుఱించి యెట్లు వ్రాయుచున్నారో చూతుము.

కల్నలు వెడ్జివుడ్ గారు నాగపురసభానంతరమున వ్రాసిన లేఖలోనికొన్ని యంశములు.

నాగపురమహాసభకుఁ గేంద్రస్థానాధిపతి మహాత్ముఁడే. అతని శత్రువులైనను నతనియందు దోషలేశమున్నదని వేలెత్తిచూపఁజాలరు. అతని నిష్కల్మషభావమును గాఢతమాస్తికసంపదను బ్రశంసించుటయందతని ప్రబలవిరోధులుగూడ నేకీభవించుచున్నారు. బ్రిటిషుపార్లమెంటుసభలోని సభ్యులలోఁ గొందఱు నిరాధారముగ నతనిఁగూర్చిపలుకు నిందావాక్యములకు వారి సంధప్రాయులఁ గావింపఁజాలిన యజ్ఞానమే కారణము. "గాంధి నురితీయుఁ" డను వారి యసంగత సూచన వారి మౌఢ్యమునకు నిదర్శనము. గాంధి చంచలచిత్తుఁడని నిందించిన సర్ వేలెంటైనుచిరాలుగారుకూడ మహాత్ముని యాస్తికసంపద చాలఁ బెంపొందెననియే వివరించెను. కాకిబంగారము మంచి బంగారముగాఁ జెల్లుచున్న కలియుగమున మేలిమిబంగారమున కేమి విలువయుండును. అధర్మవర్తనుల కందలములును ధర్మవర్తనలకు దుర్మరణములును గలుగుచున్న పాపకాలమున యోగ్యులను వారి విమలవర్తనమును సరిగా నెవరుగుర్తింపఁగలుగుదురు. కాలమహిమ

యెటులున్నను గాంధిమహాత్ముని గలసికొని మాటలాడఁజాలిన వారికిఁ జిన్నసభలయందును మహాసభలయందును సర్వజనవశీకరణదక్షుఁడగు నాతనిం గన్నవారికిని ప్రశాంతస్థలమున నాతని చెంత నొంటరిగఁ గూర్చుండ నోచికొనినవారికిని నామహనీయుని చేలాంచలమును స్పృశించునపేక్షచేఁ బ్రదక్షిణమొనరించు నుత్కంఠితజనమండలిని నతని పాదపద్మముల కెరఁగి తత్ప్రత్యపరాగలేశమును దలఁదాల్ప నత్యాతురులైయున్న ప్రజాసమూహమును దిలకించఁగలవారికిని నతని యలౌకికాద్భుతమహత్త్వము విశదము కాకపోదు. కొందఱనున ట్లాతనికిగలిగినది యున్మాదమేయనినను గృశీభూతశరీరుఁడగు నాయున్మాదియందున్న మహాశక్తి కెంతధీశక్తితో నిర్మింపఁబడిన యవసర రాజకీయసంఘములఁగూడ నవలీలఁ లోఁబఱచుకొను నైపుణ్యముగలదని యంగీకరింపక తీరదు. అతని ననుసరించువారు పామరజనులుమాత్రమే కాదు. విద్యాధికులందఱు నతని మహాత్ముఁడని గౌరవింతురు. ఆపూజ్యునియందట్టిసద్భావముగలవారు ప్రభుత్వోద్యోగులలోఁగూడఁ బెక్కుమంది గలరు. పాశ్చాత్యదేశములందు మనోదార్ఢ్యమును వశీకరణశక్తియుఁ దత్త్వనిర్ణయకార్యాచరణములందు నిరాఘాటపటిమయుఁ గలవాఁడు విల్సనొక్కఁ డేర్పడెను. అతని కెందునను దీసిపోని మహాత్మాగాంధి ప్రాగ్దేశమున దలయెత్తెను.

విదేశీయులును విజాతీయులును నగు బుద్ధిమంతులచేతనే యిట్లు పేర్కొనఁబడెడి మహాత్మునిగూర్చి యేమిచెప్పవలయును. కావునఁ దత్ప్రదర్శమానమగు నసహాయోద్యమము క్షేమాపాదక మనియే మాయభిప్రాయము. ఆయన బోధసారము నొకించుక వీక్షింపుఁడు.

“ మనమనుభవించు కష్టములకన్నింటికిని మనపాపమే కారణము. ఆప్పాపమునకుఁ బ్రాయశ్చిత్తమాచరించుకొని శుద్ధులమైన పిమ్మటఁగాని సౌఖ్యమును గాంచఁజాలము, మనమావహించియున్న భయమే యందు మొదటిపాపము- ఈశ్వరేతరులగు నింగ్లీషువారు మొదలగు నెవరినిజూచినను మనకు భయము ఏమానవున కీశ్వర

భక్తిలేదో యాతఁడేతోడిమానవులఁజూచి భయమొందుచున్నాఁడు. అదివీడుటయే దానికిఁ బ్రాయశ్చిత్తము. మనముచేసిన రెండవమహాపాతకము రాటముల నిర్మూలముచేయుట. భారతభూమి బానిసయైయుండుటకు హేతు వీమహాపాతకమే - భారతదేశములోఁ గొంతభాగ మేమహమ్మదీయశాఖవారో జయించినమాట వాస్తవమేకాని యేభాగమైనను దాస్యమునందుంచఁబడలేదు - ఆనాఁడు మనపౌరుషమును ధైర్యమును నీరీతిఁ గోల్పోయియుండలేదు - మన మీతీరున దరిద్రులమునుగాలేదు - మొత్తముమీఁద నేఁటికన్న నాఁడే భారతభూమి భోగభాగ్యములతోఁ దులఁదూఁగుచుండెను - లక్షమందియాంగ్లేయులు యావద్భారతవర్షమును దాస్యమునందుంప నద్దానిఁ దోఁచఁగించుటకై యొకఁడైనను లేని యీదురవస్థను నెన్నఁడైనను గనియుంటిమా? ఈస్టిండియాకంపెనివారు మనపైఁ బ్రయోగించిన దౌర్జన్యమునకు భయపడి రాటమునువదలుటచే మన కీదురవస్థ ప్రాప్తించెను. ఆబాలగోపాలము నిపుణునూలువడకుటయే యీఘోరపాపమునకుఁ బ్రాయశ్చిత్తము. విదేశవస్త్ర మొకయంగుళమైనను మనవద్ద లేకుండఁ జేయుటయే ప్రాయశ్చిత్తము - మనమొనర్చిన మూఁడవపాతకము స్వార్థపరత్వము. జాతిక్షేమమునుగూర్చి యోజింపక మనక్షేమమునే చూచుకొనుచుంటిమి. ఒకవేళ మనభావము కుటుంబక్షేమము నతిక్రమించినను మనగ్రామమువఱకో మనపట్టణమువఱకో ప్రసరించుచున్నది. కాని భారతభూమినంతయును దృక్పథమున నుంచుకొనఁజాలమైతిమి. కనుక మనము స్వార్థమునువదలి భారతభూమికొఱకు జీవింపమొదలిడుటయే తుదిప్రాయశ్చిత్తము.

ఇట్టిమహాత్ముని సదుపదేశములు సర్వజనాంగీకార్యములును స్వరాజ్యసాధనములును నగుటకు సంశయములేదు. కాని

"నేను సనాతనహైందవుఁడను. శక్తివంచనలేక మనశాస్త్రములనెల్లఁ బఠించితిని. హిందూధర్మసారము నెఱింగితిని. వేదసారము నుపనిషద్రహస్యమును గ్రహించితిని 30 సంవత్సరములనుండి సనాత

నధర్మము నెఱవేర్చుచుంటిని. కావునఁ దోడిమానవు నంటరానివాఁడని చెప్పుటకు శాస్త్రప్రమాణ మావంతయు లేదని మీరు నమ్ముదురుగాక. నేను జీవితాంతమువఱకును నీధర్మమునే యాశ్రయింతును. మఱియు నేనవసరమునైన నేతద్ధర్మనిర్వాహణమునకై నా ప్రాణముల నర్పింపవలసివచ్చినను వెనుదీయనుగాని యీధర్మము నాకుఁ దోడిమానవు నంటుట పాపమని చెప్పినచో నాక్షణముననే నేను హైందవుఁడనుగానని చెప్పఁగలను.

అను నుపదేశమునుగూర్చి మాత్ర మింక విచారింపవలసియున్నది. ఈవిషయమై పూర్వమానపత్రికయందు మల్లాది రామకృష్ణశాస్త్రి సోమయాజులుగారు విపులముగాఁ జర్చించియుండిరి. అయినను నస్మదభిప్రాయమునుగూడ వివరించెద. మహాత్ముని యుద్యమములోఁ బ్రాప్యవస్తువు ప్రజాస్వామ్యము. అందులకువలయు ముఖ్యసామగ్రి యన్యోన్యమైత్రి. విదేశమందుండి ప్రకృతము మనలఁబరిపాలించునది యాంగ్లేయులు. వారికి స్పర్శదోషాది వర్ణాశ్రమాచారములు లేవు. జనసామాన్యము తమయాధిపత్యము నందఱును బడయవలెనని కోరినను గోరకున్నను దమయాచారములమాత్ర మందఱును ననువర్తింపవలెనని చూచుచుందురు. అటులనే యాంగ్లేయులును స్వాచారముల సర్వజనులకును గఱపి స్వమతమునకు లాగుకొనుచుండుట సర్వజనవిదితము. తమయందు విద్యావంతులగు విప్రాదివర్గములనుండి విశేషసంఖ్యాకుల నాకర్షింపఁజాలకున్నను జండాలాదులఁ జాలమంది నాకర్షించుచున్నవారు. అగ్రజులు మొదలుకొని యంత్యజులవఱకు నందఱును భారతభూమికేమి పరమేశ్వరునకేమి పడసిన సంతానమైయున్నది. అస్మదాదులతోపాటాంగ్లేయులును నాదిపురుషు నపత్యమేకాని భారతభూమికిమాత్రము కారు. అందువలన మనకువారు సవతితల్లిబిడ్డలు. కనుకనే సవతితల్లిబిడ్డలైన దివిజుల దనుజులువోలె మనలవారు చూచుచుండిరి. కేవల మేకోదరులమగు మనలో మనకు భేదములఁ గల్పించుచుండిరి.

ఒకతల్లిపిల్లలకైనను వారివారియదృష్టానుసారమగు కర్మము నుండి యధికారములుమాత్రము భిన్నత్వమును బొందియుండుట ప్రత్యక్షవిషయము. అందగ్రజులకధికార మధికమైయుండియుండు టందఱు నెఱింగినదే. ఎంతమందికొడుకులున్నను నిలాపాలనాదికృత్యము లెవరి కెవరర్పించుచున్నరో యెవరెఱుంగరు. ఈక్రమమునననుసరించి యందఱును భారతీయులేయైనను నగ్రజులకును నంత్యజులకును నధికారభేదము లుండియున్నమాట వాస్తవము. అగ్రజులేమి యంత్యజులేమి వీరందఱును మానవులు. భారతభూమి కీయగ్రజాంత్యజాది మానవులొక్కరే పుత్త్రులుగారు. పశుపక్షిమృగాది జంగమములును దరుపాషాణశైలాది స్థావరములును నామెసంతానమే. అయినను నెవరినెట్లుంచవలయునో నెవరిచేత నేమిచేయించవలెనో యామె మొదలే యేర్పాటుచేసికొనియున్నది. నాఁటినుండియు నేఁటివఱకును నట్లే జరుగుచున్నది. అంత్యజుల నగ్రజులకు దూరముండుంచుట యట్టియేర్పాట్లలోఁ జేరినదే. ఇంతయేల నాక్పాణిపాదపాయూపస్థాది సర్వావయవములును నొకదేహింకే యేర్పడియున్నవి. కాని యతఁ డన్నిటిని నొకరీతిగాఁజూచి యొకపనినే చేయింపఁడు. ఒకరీతి గౌరవింపఁడు. అట్లే వేదపురుషుఁడునడిపియున్న ప్రకారము బ్రాహ్మదేవులు చండాలాదిసంసర్గమును సర్వదా విసర్జింతురు. అదిమిషఁజేసికొని యాంగ్లేయు లంత్యజుల కగ్రజులమీఁద భేదభావ మంకురింపఁజేసి తనమతములోనికి గుంజుకొనుచున్నవారు. ఈవిధముగనే భారతీయులలో నైకమత్యము చెడియున్నది. ఐకమత్యమే యసహాయోద్యమమునకు కత్యావశ్యకము. ఆత్మోన్నత్యమంతయు నాంగ్లేయులయధీనమగుటమూలమున నస్మత్సార మత్యల్పమైయున్నది. శ్లో॥ బహూనా మల్పసారాణాం సమవాయో దురత్యయః, తృణైర్విధీయతే రజ్జు ర్బధ్యంతే తేన దంతినః॥ అల్పసారులైనను బహుత్వమునుమీఁద బలవంతులగుదురు. గడ్డిపోచలే యగుఁగాక. మొత్తముచేసి పేనినత్రాళ్ళచే నేనుఁగులుగూడ గట్టివేయఁబడుచున్నవి. కావున భారతీయులమందఱమును భిన్నభావములు

లేక ప్రయత్నించినకాని ప్రజాస్వామ్యమును బడయఁజాలము. అట్టి భేద మంటరానివారి కంటురించియున్నది. అది వాస్తవమునకు మూర్ఖ "మూలమే. శ్లో మూర్ఖం ఛందానురోధేన" యనున్యాయమునను సరించి మూర్ఖులను గొంతవఱకుఁ దదభిప్రాయానుసారము నడచియే యాకర్షింపవలయును.

శ్లో॥ సక్తాఃకర్మణ్యవిద్వాంసో యథాకుర్వంతి భారత, కుర్యాద్విద్వాం స్తథా సక్త శ్చికీర్షు ర్లోకసంగ్రహం, నబుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినాం. జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్॥ అను భగవద్గీతావాక్యములును లోకసంగ్రహకాముఁ డగు విద్వాంసుఁ డవిద్వాంసులుంబోలె వర్తించుచు వారికి బుద్ధిభేదమును గలుగఁజేయకయుండునదియని బోధించుచున్నవి కావున మహాత్ముఁ డంటుదోషము లేదనిన గాని యంటరానివారును నసహాయోద్యమమున కభిముఖులు కారనియు నందఱును నభిముఖులైనఁగాని యాయుద్యమము ఫలింపదనియుఁ బ్రకృతమనుసరించి యట్లు బోధించుచున్నవాఁడు. ఇదియునుంగాక, శ్లో॥ గ్రామేతుయత్ర సంస్పృష్టి ర్యాత్రాయాం కలహాదిషు, గ్రామసందూషణే చైవ స్పృష్టిదోషోన విద్యతే॥ అని శాతాతపుఁడును, శ్లో॥ తీర్థే వివాహే యాత్రాయాం సంగ్రామే దేశవిప్లవే, గ్రామదాహే ప్రవాసేచ స్పృష్టాస్పృష్టి ర్నవిద్యతే॥ అని బృహస్పతియుఁ జెప్పియున్నప్రకారము కలహములమూలమున దేశవిప్లవము సంభవించి సంగ్రామములుగూడ జరుగుచుండుటయు స్వరాజ్యప్రాప్తికై సహాయనిరాకరణమునకు సర్వజనులును సంసిద్ధులుకావలసిన సమయములో స్పర్శదోషమును సరకుచేయఁజనదను నభిప్రాయముకూడ మహాత్మునికిఁ గలిగియుండవచ్చును. అంతియే కాని యంటుదోషము లేదనుట యసత్యము. అట్లని యంటరానితనమును గంటఁజేయజూచుటయజ్ఞతాభివ్యంజకము. అందులకా సేతుశీతాచల మనుష్ఠింపఁబడుచున్న యాచారమే ప్రమాణము. మూలానుసారముగ నాచే దెనిఁగింపఁబడెడి స్కాందమహాపురాణాంతర్గత నాగర

ఖండములోని యీ క్రిందిపద్యములం దిలకింపుఁడు. ఇవి త్రిశంకుచరిత్ర మందలివి. [illegible] చేసినందులకు వసిష్ఠకుమారులు త్రిశంకుని చండాలుఁడవు [illegible] శపించినతరువాతివి.

కం॥ [illegible]
[illegible] గటా!

తే॥ [illegible]
[illegible]
[illegible]

గనుంగొని

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] అందు [illegible] పబ్బులు పెట్టి [illegible] శిల [illegible] ధరించి నను వారి [illegible] స్పష్టపడియెను. [illegible] పురాణములలో [illegible] సత్యగాథ [illegible] కలవు కావున చండాలురలో యును మహవీర తెన్నిగ్రంథములు వ్రాసినను నెన్నిసద్ధారత ములు స్థాపింపఁబడినను [illegible] మనుగంటునది కాదు. కేవల చండాలాదుల స్పర్శమే దోషాపాదకముగాదు. తుదకు వారి నీడద్రొక్కుటగూడ దోషహేతువే యయ్యెను. స్మృతిరత్నములోని యీ క్రిందిశ్లోకమును జూడుడు. "ఛాయా మంత్యశ్వపాకాదే స్స్పృష్ట్వా స్నానం

సమాచరేత్, చత్వారింశత్పదాదూర్ధ్వం ఛాయాదోషో నవిద్యతే ఇట్లు ౪౦ అడుగులలోపలి చండాలశ్వపాకాదుల నీడసోఁకుటకే స్నానముపుట్టియుండ నిఁక వారి కేవలస్పర్శమున కేలదోషము లేకుండును. కనుకనే, మనువు "చండాలశ్వపచానాంతుబహిర్గ్రామాత్ప్రతిశ్రియ, అపపాత్రాశ్చ కర్తవ్యా ధనమేషాం శ్వగర్దభ" మనుశ్లోకముచే వీరి నివాసము గ్రామబాహ్యమందు విధించియున్నాఁడు "పాత్రరహితాః కర్తవ్యాః యస్మిన్ లోహాదిపాత్రే తైర్భుక్తం తత్సంస్కృత్యాపి నవ్యవహర్తవ్యం. ధనంచైషాం కుక్కురఖరం నవృషభాది" యను దీనికిఁ గుల్లూకభట్టుచే వ్రాయఁబడిన వ్యాఖ్యలో వీరికి లోహపాత్రము కూడదనియు వీరిచే భుజింపఁబడినపాత్ర సంస్కరింపఁబడియు వ్యవహారయోగ్యముకాదనియు వృషభాదులుగాక కుక్కలు గాడిదెలే వారి యైశ్వర్యమనియుఁ దెలియవచ్చుచున్నది. అగ్రజులు మున్నగు సందటియందువలనే నాగరికులలో మించిపోయినది కాని పాశ్చాత్య సంసర్గముగల యొక్కడనో యొక్కడఁ దలయెత్తుచున్నను బల్లెలలోఁ బైరీతివ్యవహారము ప్రత్యక్షసిద్ధమే. ఇంత హైన్యము వీరికిఁ బుట్టుకవలననే యేలసంఘటిల్లెనని శంకింపఁజనదు.

"బ్రాహ్మణస్త్రీయందు ప్రభవించెఁ జర్మకృత్తథముఁడౌ రజకుని యభవమునను" అను నాగరఖండవాక్యమువలన రజకాది సంకరవర్ణసంసర్గమునుండి బ్రాహ్మణాంగనయే చండాలుఁగాంచినట్లు తెలియవచ్చెడి. అట్లు లగ్రజాతిదైన యంగన హీనులతో వ్యభిచరించి కాంచినసంతానమగుటచేతనే యంతహైన్యము వారియం దాపాదింపఁబడినది. వ్యభిచారమే కూడమసరికదా, యుత్కృష్టవర్ణయగుస్త్రీ యపకృష్టవర్ణజనులతో వ్యభిచరించుట యేతాదృక్కృష్టసంతానహేతువమనది దీనివలనఁ దెలియనయ్యెడు - ఈకారణమువలన వీరి కిట్టిహైన్యమాపాదింపఁజేసి యామనువు "నతైస్సమయమన్విచ్ఛేత్పురుషో ధర్మమాచరన్, వ్యవహారో మిథస్తేషాంవివాహ స్సదృశైస్సహ" అను శ్లోకముచే ధర్మకర్మములాచరించునపట్ల వారితోడి సంభాషణముగాని

భగవా౯ విద్యతేయద్ధితాయనః, వంచయ౯ సుగతా౯ బుద్ధవపుర్ధారీ జనార్దనః, తత్ప్రణీతాగమాలంబై ర్బౌద్ధై ర్దర్శనదూషకైః, వ్యాప్తేదనీంప్రతిభోధాత్రీ శాత్రీ స్సంతమసైరివ॥ అని దేవతలు దేవదేవుఁడగు శంకరునితో విన్నవించియున్నటులఁ గానవచ్చెడిని. "భగవంతుఁడా! జనార్దనుఁడు మామేలుకోరియే బుద్ధావతారమెత్తి దైత్యుల వంచించి యుండుట నీవెఱుంగనిదికాదు. అప్పటికది యస్మద్ధితంబే యైనను నా బుద్ధుఁడురచించిన యాగమములఁ బ్రమాణములఁగాఁదీసికొని కర్మోపాసనాజ్ఞానప్రతిపాదకములగు వేదాదుల దూషించుచు బౌద్ధులు జగమెల్లడ వ్యాపించిపోయిరి" యని పైశ్లోకముల యర్థము కావున నవతారపురుషులుగూడఁ దత్తత్సందర్భముల ననుసరించి ప్రవర్తించుచుందురు. కర్మాదివిరుద్ధమగుమతమునుస్థాపించిన యీబుద్ధుఁడే యందులకుఁ బ్రబలనిదర్శనము. అట్లే యీమహాత్ముని యవతారము స్వారాజ్యసంపాదనమునకుఁగా సంభవించినదగుటవలన నద్దాని కావశ్యకమగు నైకమత్యమున కంటరానితన మనుగంటింపఁ జేయఁ జూచుచున్నవాఁడు. యాజ్ఞికహింస హింసగాకున్నను హింసనుగంటఁ జేయుటకుయజ్ఞంబులఁ గూడ మానిపించిన బుద్ధుండువ్రాలె నీమహాత్ముఁడు "శుని చైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః, అనుగీతలలోని భగవదుక్తిని ప్రమాణీకరించుచు సర్వసమదృష్టి స్థిరీకరించుటకుఁగా నీరీతి బోధించుచున్నవాఁడు. కావున మహాత్ముని సదుపదేశములలో కెల్ల నిది విరుద్ధముగా నున్నదనునూహ సనాతనధర్మాభిమానులను మానుదురుగాక. దీననుండినతత్త్వ మిదియైయున్నది. ఇతరవిషయములలో నెంతయో ప్రతిష్ఠగడించియుండిన మహాత్ముం డీవిషయమున నింతపొరపడియుండఁడని యెంచి యిట్లు వ్రాయనయ్యెను. అట్లుకాక యిది నాబుద్ధిపూర్వకమైన బోధయే యనిన నాఁ డిచ్చెడిప్రత్యుత్తరము వేఱుగానుండెను. మహాత్ముఁడేమి మహాత్ముని బోధయే మంచిదను మఱికొందఱేమి తాము సనాతనహైందవులమని చెప్పఁదలఁచుకొన్నయెడలఁ దన్మతమునకు ముఖ్యప్రమాణములగు శ్రుతిస్మృతిపురాణాదుల మరల నొకమాఱు పరిశీలించి స్వాభిప్రాయము మరల్చుకొనఁ బ్రార్థితులు.

దర్శనముగాని పనికిరాదనియు వారు తమలోఁ బాపు ఋణవివాహా దిసంబంధము కలిగించుకొన వలసినదనియు విధించి యున్నవాఁడు ఏక్కడ? దర్శనస్పర్శనమే దోషకారణమనిన [illegible] స్మృత్యంతరమునకు, శ్లో॥ వృషలం [illegible] స్పృష్ట్వా [illegible] [illegible]

[illegible]

[illegible] ధర్మ [illegible] చాతుర్వర్ణ్య [illegible] ప్రమాణ [illegible] అదిగాని దర్శనస్పర్శనమే దోషకారణమని శ్లో॥ నాడిక్షి స్వస్పృశేత్ తత్సంసర్గే నాస్మ్రా [illegible] స్మృతి [illegible] శ్రీరామాయణ, అందుఁ దానినిఁ శంకరభాష్యమును [illegible] డియేయున్నవి, శ్రుతియున్నదియు మన్వాదు [illegible] ఏమాత్రము బడినవి గాని యనేక ప్రమాణములుగలవు. [illegible] యింతమాత్ర ముదాహరించితిమి. ఇన్ని శ్రుతిస్మృతిపురాణవాక్యము లుండఁ "ద్రోడి మానవుఁ డంటరానివాఁడని చెప్పుటకు శాస్త్రప్రమాణమాత్రయు లేదని మహాత్ముఁడు చెప్పుటకొందుకొరకు మిదివఱకే వివరించితిని.

అవతారపురుషుఁడనికూడ సనఁదగిన మహాత్ముఁడే యేతాదృ శ్రుప్రమాణప్రమితమైనవిషయమున కింతవిరుద్ధముగా నుపదేశించుట సాహసముగాదు. విద్యారణ్యకృత శంకరవిజయమున, శ్లో॥ విజ్ఞాతమేవ

ఆ॥ దానమిచ్చువాఁడు ధన్యుండు సుకృతి, దానపాత్రుఁడనుచు దానమీయ
వలదటన్న వాఁడు వానికిందుల్యుండ, యుభయులొందు లోకమొక టెతుదకు''
వ॥ అరుంధతి యిట్లనియె, 3౧౫
కం॥ "బిసతంతు వసంతంబై పసివాడక కాడనంటి వర్తిలు భంగిన్
ఋషులార! తృష్ణయును నటు లసుభృతాకారాస్థయగు ననాద్యంతంబై, 3౧౬
వ॥ చెడుబుద్ధిగలవారికి విడువశక్యముకానిదియు జీర్ణించువానికిని జీర్ణింపనిదియుఁ
బ్రాణాంతకరోగంబును నగు నాశ వదలుట శ్రేయస్కరం'' బని యిట్లు గిరవచించు
టయు వారిపరిచారిక పండయనునది యిట్లనియె, 3౧౭
కం॥ వ్యాళముఖదుష్టజంతుల మూలమునం బోలె ధనము మూలమునను నా
యేలిక లందుం జెందుట మూలముగను నేను భయము బొందుచునుంటిన్'' 3౧౮
వ॥ అంత వారలభృత్యుండగు పశుముఖుండిట్లనియె, 3౧౯
తే॥ "సతతమును ధర్మపరులౌచు సంచరించుచునట్టివిద్వాంసు లెయ్యదియాచరింతు
రయ్యదియు చేయఁగానగు నాత్మహితముగోరివర్తించునట్టి సత్పురుషులకు''
ఆ॥ ఇటులఁ బలికిఋషులు హేమగర్భంబులౌ ఫలములందు్యజించి శయనమగుడు
ముండియొకఁడు మార్గమునఁ దోడుపడెవారి,కతనితోడఁగూడి యరిగిరప్రుడు, 3౨౧
తే॥ అటు శునోముఖనాముఁడౌ నతనిఁగూడి పోయిపోయి చమత్కారపురినిజొచ్చి
చూచిరచ్చటఁ బంకజశోభితంబు నతిమనోహరమును నైనయట్టి కొలను, 3౨౨
కం॥ ఆపయి క్షుత్పీడితులౌ తాపసు లక్కొలనులోని తామరతూండ్లన్
మోపెడు వెలికి తటంబునస్థాపించి యొనర్చిరప్రుడు స్నానక్రియలన్, 3౨౩
ఆ॥ అంత నీటినుండి యందఱుఁ బయికెక్కి బిసము లచట లేమిఁ బ్రీతిఁదక్కి
దరియుఁ దోఁప దోఁప కటమునఁ బన్యోన్య మాతుఱంబొనర్చి యిట్టులనిరి, 3౨౪
క॥ "కడుపులు కొట్టుకొఁబట్టుటఁ బడఁజాలక తత్సుధార్తి పట్టెఁ డిదేనిన్
గుడుచుటకు మనముపడియెడి యడియాస తీర్చె నెవఁడో యదయాత్ముండై''3౨౫
వ॥ అని యిట్లు పరస్పరం బనుకొని 3౨౬
ఆ॥ ఒకరిమీఁదనొకరి కుదయించు ననుమానములను దీర్చుకొనుట ముఖ్యమనుచు
నొట్లుపెట్టుకొనుట యూహించి కర్యపుండిట్టులనియెనందు మొట్టమొదలు, 3౨౭
సీ॥ "మధుమాంసముఖ్య సమస్తపదార్థము ల్సర్వత్రయుడిచెడి సంకరుండ
డాఁచఁబెట్టినయట్టి తత్పదార్థంబుల నపహరింపఁగఁజూచు నల్పతముఁడ

నర్థాభిలాషచే వ్యాజోక్త్యంబులం దేగి కూటసాక్ష్యముఁ జెప్పు కుత్సితుండఁ
బదుగురి మెచ్చుకోల్పడయుఁ గోరికతోడ ధర్మంబు లొనరించు దాంభికుండ
రాజుకడఁ జేరి తచ్చిత్తరంజకుఁడయి సర్వదా యాశ్రయించెడి చతురతముఁడ
నగుదుఁ దామరతూఁడుల నణఁచికొనెడి వార్కి తోడుత నేఁ దిసికొంటినేని" ౩౨౮

వ॥ వసిష్ఠుం డిట్లనియె, ౩౨౯

తే॥ "అగుదుఁ దామరతూఁడుల నపహరించియున్న యెడల దివామైథునోత్సుకుండ,
నగుదు నతిథికి నతిథిని, నగుదు, మఱియు నన్నృతుపర్వంబులను భార్యనంటువాఁడ"

వ॥ భరద్వాజుం డిట్లనియె, ౩౩౧

కం॥ "గురునుండి చదివి శాస్త్రము గురుదక్షిణ యీయకుండు క్రూరాత్మున కే
దురితంబు పొసఁగు బిసములహరియించినయట్టివాని కద్దియ పొసఁగున్, ౩౩౨

ఆ॥ ఈమృణాళములను హీనాత్ముఁడయి యపహరించియున్నయట్టివాఁడు
ఘాతుకుండు మత్సరగ్రస్తుఁడును సహంకారి కొండెకాఁడుఁ గాఁ గలాఁడు" ౩౩౩

వ॥ విశ్వామిత్రుం డిట్లనియె, ౩౩౪

ఆ॥ "కుడుచుఁగాక యొకఁడ కూర్చుండి మృష్టాన్న మెన్నికొనునుగాక తన్నుఁదాన
వేదశాస్త్రములను విక్రయించునుగాక తన్మృణాళజాలతస్కరుండు" ౩౩౫

వ॥ జమదగ్ని యిట్లనియె, ౩౩౬

ఉ॥ "కన్నకొమార్తె వృద్ధునకుఁ గట్టి వివాహము సేయుకంటె సం
పన్నగృహస్థుఁగాఁ దలఁచి వడ్డికి నప్పిడుకంటెఁ గాఁపుదొ
నన్నులమిన్న నుంచుకొని యల్లరిపాలగుకంటెఁ గూడఁ జే
రన్నికగన్న పాతకము యీబిసచౌర్యము మేదినీస్థలిన్" ౩౩౭

వ॥ గౌతముం డిట్లనియె, ౩౩౮

ఆ॥ "ఎవఁడు బ్రూచ్చిలించు నీతూఁడుతీఁగెల వాఁడు గురుని దెగడువాఁడ నిజము,
గుణమమ్మువాఁడు గోజీయను దానమీఁ బట్టువాఁడు వీనిపాటి గాఁడు" ౩౩౯

వ॥ అత్రి యిట్లనియె, ౩౪౦

ఉ॥ "తల్లికిఁ దండ్రి కన్వహముఁ దద్ద యవజ్ఞనొనర్చుచుంటయున్
"దెల్లము చేయు ధర్మ"మని దీనత శూద్రుని వేఁడికొంటయున్
దొల్లి ప్రతిశ్రుతం బయిన గొడ్డగవాదిక మూర్ఖ దేవతా
తల్లజుఁ గూర్చి యీయమియుఁ దబ్బిసచౌర్యముఁ బోలకుండెనే" ౩౪౧

వ॥ అరుంధతి యిట్లనియె, ౩౪౨

చం॥ “పెనిమిటికన్న మున్న తిని ‘త్రే’ వని తేన్చుచు మెత్త నత్తమి
ల్లనయిన వెన్కఁ బీయక విలాసయుతంబుగ నుండుచుండు నే
వనిత వినింద్యశీల యటువంటిది యీబిసకాండచౌర్యమున్
బూనరుచుఁ గాని యింకనొకముద్దులగొమ్మ యొనర్పదిమ్మహిన్” ౩౪౩

వ॥ చండ యిట్లనియె, ౩౪౪

కం॥ “దొరలకుఁ బ్రీతికూలముగం జరియించుచు ధర్మమందు సాధువులందున్
బరిపూర్ణద్వేషినియగు పరిచారిక తూండ్లఁ బీయఁ బొల్పడవలయున్” ౩౪౫

వ॥ పశుముఖుండిట్లనియె, ౩౪౬

కం॥ స్వామిద్రోహియు సాధుస్తోమద్వేషియును బొందు దురితముకంటెన్
దామరతూఁడులమ్రుచ్చిలుపామరుఁ డత్యధికమైనపాపము బొందున్” ౩౪౭

వ॥ అనియిట్లు కశ్యపాదిఋషిసప్తకంబును దద్దాసీదాసులగు చండాపశుముఖు
లును స్వపరిశుద్ధతాభివ్యంజకములగు శపథంబులు గావించుటయుఁ బరివ్రాజకరూపం
బున సవ్వారిం గలసివర్తించెడి శునోముఖాహ్వయుం డిట్లనియె, ౩౪౮

కం॥ “శ్రుతులం బఠియించుటకును నతిథులఁ బూజించుటకును ననవరతంబున్
ఋతమును వచియించుటకును బ్రతియగు నీతూండ్లఁ బీయుపని యరయంగన్” ౩౪౯

వ॥ అనినవిని యయ్యతీంద్రుం గాంచి మునులిట్లనిరి, ౩౫౦

కం॥ ఈవొనరించినశపథము భూవిబుధుల కిష్టమయి సొలిచెడిఁ గానన్
భావంబులరయుకోరిక నీవ బిసంబులహరించి, తిదు మిఁక నేనిన్” ౩౫౧

వ॥ అనుటయు నమ్మహర్షులకుఁ గర్షంది యిట్లనియె, ౩౫౨

ఆ॥ “త్వన్ముఖంబు గాఁగ ధర్మముల్వినఁ గాంచి యేన తీసినాఁడ నీబిసముల,
లోభముండమికిని లో సంతసించితి, రండు దివికి నసురరాట్టు నేను” ౩౫౩

వ॥ అనినవిని తన్మహర్షులిట్లనిరి, ౩౫౪

ఆ॥ “ముక్తిమార్గమందె సక్తులై యున్నాము కాని లేదు స్వర్గకాంక్ష మాకుఁ,
గనుకఁ దబమొనర్చుకొనువార మెల్లప్డుఁ గరతలామలకముగాఁగ ముగితి ౩౫౫

కం॥ చతురబ్ధిమధ్య విశ్వక్షితిఁ దిరుగుచుఁ బ్రాణయాత్ర చేసెదము బిస
వ్రతతులతోడన, చనుమిఁక శతమఖ! మేలొదవు మాదుసాంగత్యమునన్” ౩౫౬

వ॥ అనుటయుఁ బాకశాసనుండు కెండియునిట్లనియె, ౩౫౭

ఆ॥ „కాదు వ్యర్థముగను నాదు సందర్శన మొకపుడేని పరమయోగులార!
కావఁ ద్వన్మనములఁ గాంక్షింపఁబడియున్న దానిఁ గైకొనుండు తత్క్షణంబ"
వ॥ అనుటయు నమ్మహర్షులు ౩౫౯
కం॥ "ఈయాశ్రమ మనవరతము మాయాఖ్యలతోఁడఁ గూడి మనుజాలయఘము
ల్బాయఁగఁజేయుచు ఖ్యాతంబై యుండఁగవలయు శ్రీశ! యవనీస్థలిలోన్, ౩౬౦
ఆ॥ ఏముగూడ నందు మిచట నె యెల్లప్డు భావితాత్ములగుచు దేవనాథ!
తపముచేసికొందు మపవర్గలబ్ధి యానంతవఱకు నప్పరాత్ముఁ గూర్చి" ౩౬౧
వ॥ అనవుడు నయ్యింద్రుండు వారలనిట్లనియె, ౩౬౨
తే॥ మూఁడులోకంబులను బేరుమోసి ప్రజలకభిమతంబులఁ దీర్చు నీయాశ్రమంబు
ఎవఁడు శ్రావణపూర్ణిమ నిచట శ్రాద్ధమాచరించును వాఁడు దదభిలషితము, ౩౬౩
ఆ॥ నిరభిలాషుఁడైన నరవరుం డచ్చోట శ్రాద్ధదానముఖ శాస్త్రవిహిత
కర్మముల నొనర్పఁ గడఁగుచో నతని చేయూఁటయౌనందు మోక్ష పదము. ౩౬౪
కం॥ ఎవఁడు శరీరము విడుచును భవదాశ్రమభూమిలోనఁ బాపాత్ముఁడే
యవుఁగాక యైననేమగు, శివపదముం జేరఁగలఁడు చివరకు వాఁడున్, ౩౬౫
ఆ॥ గార జీడి రేగు మారేడుపండ్లతోఁ బితరులం గుతించి ప్రీతినిచట
శ్రాద్ధముం బొనర్చు సజ్జనుం డఖిలాఘములను బాసి కిన్నరులు నుతింప ౩౬౬
కం॥ వేలుపులుగూడఁ బడయంజాలని సంసిద్ధివడసి సంతోషాబ్ధిన్
దేలుచునుండెడు"నని యీలీలను వాక్రుచ్చి యానిలింపేశుఁడు తాన్ ౩౬౭
తే॥ వారలందఱిచేతను వరుసగాను బ్రస్తుతుండయి చనుటయు వారలటనె
ఘోరతపమాచరించుచుఁ గూడియుండి తుద జరామరణోజ్ఝితపదము గొనిరి, ౩౬౮
ఉ॥ వారలు దేవదేవుఁడయి వర్తిలునీశ్వరు లింగ మచ్చటన్
గోరి ప్రతిష్ఠఁ జేసిరి జనుల్కనుమాత్రన కాననకల్మషుల్,
వారనిభక్తితోడ నటువచ్చి తదీశ్వరలింగపూజనం
బేరుపొనర్తు రట్టిజనులేచుడి ముక్తినిగాంచువారలన్, ౩౬౯
కం॥ ఏతత్సప్తర్ష్యాశ్రమపూత చరిత్రంబుఁ జదువఁ బూర్ణాయుష్యో
పేతులయి జనులు బహువిధపాతకములఁ బాయఁగలరు బ్రాహ్మణులారా! ౩౭౦

—* అగస్త్యాశ్రమ మాహాత్మ్యము *—

వ॥ అం దగస్త్యాశ్రమమందలి విశ్వాత్మకుండగు మహేశ్వరుని చైత్రశుద్ధచతుర్దశీ
దివంబున నరుదెంచి దివాకరుండు వలగొని పూజించిపోవుచుండుఁ గావున నన్యులును
దద్దినంబున వచ్చి యాశంకరుని భక్తియుక్తులై భజియించినఁ బరమపదంబుఁ బొందుదురు,
శ్రద్ధాభక్తులతో నచ్చట శ్రాద్ధంబు నిర్వర్తించువాని పితృదేవతలు పితృమేధమందుఁ దీర్పఁ
బడిన పైతృకంబు వంబోలెఁ దృప్తులయ్యెదర, రని వచించుటయు శౌనకాదిమునీంద్రు
"లయ్యా! సురోత్తముండగు దివాకరుం డగస్త్యాశ్రమంబునకే తెంచి యేల ప్రదక్షిణంబొన
రించెదు వారవ్వ,, మనవుడు సూతుండు వుటియునిట్లనియె. ౩౭౧
సీ॥ యత్రత్యతరుశిఖావ్యాప్తసూర్యమరీచు లధరుబరుం బుష్పలట్లుతోఁచు
సహరత్నమైన యతాన్నవులందుండ దమవసనిశిఁ గూడఁ దనముజాడ
గాలికిరాలెడుపూలచే యద్రువుల్ పొలుచు నర్చించుమ్ముగ్గులదముఖటు
లెం దనేకమృగంబు లిటునటుపరుగెత్తుఁ బతాకవృత్తములసాకఁ బ్రబలుచువోలె
దంతిదంతకృతఃబులఁ దాటుచుండి బంకరాపమున విసుఁ జెట్లు బొప్పను లేటఁ
గరికరాహతిఁబడి యానోకహాను లెచటి నీలపురుగులఁ గోదమిమ నేద్పచుండు,
కం॥ అటునిటుఁ బాఱుచునుండెడి తటినీతో నామముల నావృతంబయి యెది యు
త్కూటశోభనొప్పఁ బాండురపటముల ధరియించు పురుషుభంగిని నెప్పుడున్, ౩౭౩
కం॥ దేనికి మేరువుతోడను మానవిస్పర్ధాతిశయము మది నేర్పడెనో
యానగము వింధ్య మెక్కడ భానుని బోడఁ గాంచి యడరిపడఁ జిట్లనియెన్, ౩౭౪
ఆ॥ "ఏల మేరుశిఖరి కీవు ప్రదక్షిణమాచరించిపోయె దనుదినంబు?
ఏలచేయవట్టు లేఁ గులగిరినైన! గ్రహపతీ! వచింపు కారణంబు" ౩౭౫
వ॥ అనినవిని భాస్కరుండిట్లనియె, ౩౭౬
కం॥ చేయుటలేదు ప్రదక్షిణ మాయవనీధ్రమున కేము, హాటకగర్భుం
డాయది మాకుఁ బథంబుగఁ జేయుఁ బ్రదక్షిణము గిరికి సిద్ధించెనటుల్, ౩౭౭
ఆ॥ దానిశిఖరములును దద్దయుఁ బొడవులై వ్యోమ మాశ్రయించి యుండుటయును
మాకు నెటుఁ జనఁగ మార్గంబులేమిని వలగొనంగవలసివచ్చె గిరికి" ౩౭౮
చ॥ అనవిని వింధ్యభూమధర మాగ్రహరక్తవిశాల నేత్రమై
"యిన! యటులైన నాదు పొడు వీక్షణసేయుము" మటంచు దేహమున్

బెనిచి ఖవీధియంతయును బెట్టు నిరోధము సేయుఁడుం గనుం
గొని యత డవ్విధంబుఁ గదుఁ గొందలమందుచు లోననిట్లనున్, ౩౭౯

తే॥ ప్రకృతకర్తవ్య మెయ్యది యింకను నాకు, వింధ్యమునకే ప్రదక్షిణవిధిని సెలప
మాసబుత్వ మనాత్మకమౌ సమస్త కాలమును గాల వ్యత్యస్తగతిని బొందు, ౩౮౦

ఉ॥ కాలము మాఱిపోవుట ముఁ గాను వనభిజ్ఞత నింక జన్మముల్,
చాల వ్యధార్తిఁ బొందెడిని శక్రపురోగసమస్త దేవతా
జాలము, నీనియున్నతిని నైపఁగఁగూడ దగస్త్యమౌనిగా
కోలి నడంపలేఁడు మఱియొక్కరుఁ డీపెనుగొండయుద్ధతిన్" ౩౮౧

చ॥ అనియిటు చింతఁ జేసిరవి హాటకనాథుని క్షేత్రమందుఁ బా
వనతమమైన యాశ్రమము భాసిలఁజేయు నగస్త్యుఁగూర్చి తాఁ
జని మహిదేవవేషమున సంయమివర్యుని వైశ్వదేవమౌ
వెనుక శ్రుతించబరించుమును వేయుక టంబడి వారిదధ్వనిన్ ౩౮౨

ఆ॥ "నీకు నతిథిగాఁగ నేవచ్చినాడను మునివరేణ్య!"యనుచు ముదితుఁడగుచు
స్వాగతంబొసంగి" క్ష్మామర! వచ్చితే మన్మనోరథంబుమాడ్కి నిటకు, ౩౮౩

తే॥ అగ్నికార్యాంతమున వచ్చి, తందువలన నడుగు మెయ్యదియిష్టమో యిడుదునీకు;
లేదు లోపంబు నీకిందు లేశమేని" యనుచుయును వేఁడి వేలు పిట్లనియె మరల, ౩౮౪

తే॥ ఏను మార్తాండ, నెట్టియుహీనకృతిని సలుపఁగంజాలినటువంటి చతురతముఁడ
నీవటంచెద భావించి యేఁగుదెంచితిని భవత్సన్నిధికిని ద్విజుఁడనగుచు, ౩౮౫

క॥ నీవు సముద్రోదకముల దైవతహితమఖిలమించి త్రావవొకో మున్,
భూవిబుధకంటకుండగు వాతాపిని భుజించి తవలీల నటుల్, ౩౮౬

క॥ దేవతలకు వర్ణములకు నీవే గతియగుటఁ జేసి యిఱ్ఱెడ మాకున్
గావలయు మేటిశరణము" నావిని హర్షప్రఫుల్లనయనుండగుచున్ ౩౮౭

ఆ॥ అమ్మునీశ్వరుండ దహర్పతి కర్ఘ్యంబునిచ్చి సాదరముగ నిట్టులనియె,
"నైతిధన్యుఁడం ద్వదాగమనంబునఁ, గడునను గ్రహింపఁబడితి మఱియు, ౩౮౮

ఉ॥ కాన నను జ్ఞయిమ్ము కలకార్య మొనర్చెదఁ దప్ప" కంచుఁ ద
న్మౌనివరుండు పల్కెడు దినప్రభుఁ డిట్లనుఁ," బర్వతోత్తమం
బైన సురాలయంబుపయి నగ్గిరి మార్గమువహించి వింధ్య మ
న్మానని జాంగకంబులను శ్యోమమునంతయు నాక్రమించుచున్, ౩౮౯

ఆ॥ అస్మదీయమార్గ మరికట్టియున్నది గాన నిపుడు సామదాన భేద
దండములను దేననుండియో యద్దాని వారణంబుచేయవలయు నీవు, ౩౯౦

ఆ॥ కాలమునకు మార్పుగలుగకుండెడిభంగి నస్మదీయగమన మడ్డనటులు
సలుపుటకును నిన్ను సంప్రార్థనము సేతు మునివరేణ్య! దీనజనశరణ్య!" ౩౯౧

వ॥ అని యీప్రకారంబున వేఁడుకొనుటయు, ౩౯౨

ఉ॥ "ఏను ప్రవర్ధమానమగు నిగ్గిరి వారణఁ జేతు, నీవు ఖ
స్థానముఁ గూర్చియేగు" మని చయ్యన వింధ్యముఁ జేరఁబోయి య
మ్మౌనివరేణ్యుఁ డిట్లనియె, "మాను మహీంధ్రమ! యేఁటి కింతగా
మేనును బెంచెదీ వొకరిమీఁదగలట్టియసూయ వెల్లునన్, ౩౯౩

తే॥ దాక్షిణాత్యంబులైనట్టి తత్తదఖిలతీర్థములలో నఁ గ్రుంకంగ ధీజనించె,
నీయధీనంబయయ్యది నిశ్చయముగ, నెద్దివిహితంబొ యదిచేయు మింక నీవు,, ౩౯౪

చం॥ అనవిని వింధ్యభూమిధర మాత్మను సంకుచితంబొనర్చుచున్
వినయముతోడ వర్తిలుచు వెండియు నమ్మునిచంద్రుఁ డిట్లనున్,
జనియెదనింక నేను గిరిసత్తమ! క్రమ్మరవచ్చుదనక్క నా
యనుమతి నిందయుండనగు, నందుల కించుక యేని తప్పినన్, ౩౯౫

కం॥ దేనవినాశంబందెదొ దానినివినియోగపడితు: దప్పక నీయం
దే"నని పల్కుటయును దన్మౌనిట్శాపంబునకును మది భయపడుచున్, ౩౯౬

ఉ॥ 'తన్నగమల్లెచేతు,,నని తద్ద్ప్రతిజ్ఞయొనర్చి స్వీయమౌ
నున్నతిపెల్లడంచుకొని యుండెఁ దదాగమనప్రతీక్షనై,
బున్నెపురాశియైన మునిపుంగవుఁ డప్పటినుండి దక్షిణా
శన్నెలకొన్నవాఁడు మునిచంద్రములార! యదేక్షతంబుగన్. ౩౯౭

కం॥ అందుండి యిప్పటికినతఁ డెందును నరుదేరకుండు నేమందును, ద
త్సుందరి లోపాముద్రయు సందేశంబోవబడియె నమ్మునిచేతన్, ౩౯౮

చం॥ పిలిచిసహస్రభానుఁ బృథివీసురవర్యుఁ డగస్త్యుఁ డంత న
గ్గలమగుప్రేమ నిట్లనియెఁ, "గంజహితా! భవదర్థమిట్లు మ
న్నిలయమువీడిపోవలసె, నేఁటికిదేశ బుణంబు నాకు ని
న్నెలవున, కకృతంబునను నీవు మదుక్తినొకండు చేయనౌ, ౩౯౯

తే॥ చైత్రశుక్లచతుర్దశి మిత్ర ! యచట మత్ప్రతిష్ఠితమైనట్టిమహితలింగ
మర్థిబూజింపు''మనుటయు నబ్జబంధుఁ డెలమిమీఅంగనతనితో నిట్టులనియె,

కం॥ "అటు లేపూజించెదఁ దన్నిట లేతుణాలింగమునను నే నేటేటన్,
ఘుటియిల్లునాడు పదమపు డటు పనితత్పూజసేయు నన్యులకైనన్, ౪౦౧

తే॥ అనుచు నిబ్భంగి వచియించి యరిగె స్వేచ్ఛఁ, జైత్రశుద్ధచతుర్దశి సవితవచ్చి
యచట సన్నిధి సేయుట కద్దికతము భూమిసురులార ! యో జగత్పూజ్యులార !

కం॥ ఎది ప్రశ్నించితిరో మీ రది చెప్పితిఁ దెలియురీతి నంతయు మీ,కిం
కెదిగలదో సందియ మెదఁ బ్రదిలింతును జెప్పుకొనుఁడు పృథ్వీసుబుధుల్ !'' ౪౦౩

—• దేవాసుర సంగ్రామము •—

చం॥ అనుటయు నమ్మునీంద్రులది యట్లగుఁగాక మహాత్మ ! వేల్పు మేల్
పనినిగుడించి యత్తపసి పానముచేసె సముద్రమంచు నీ
వని,తడివిస్తరించి చెపు మంతయుమా,కని ప్రశ్న సేయుడున్
వినిచెను రోమహర్షణియు వీరరసావృతమైన తత్కథన్ ౪౦౪

శా॥ "కాలేయాహ్వయదైత్యసత్తములు దుష్కర్మప్రసక్తార్జితా
ఖిలార్తి యభుజాబలాతిశయ సంభిన్నామృతాంధోవరా
లోలోత్సాహపరాక్రమత్వమునఁ ద్రైలోక్యంబుఁ బీడించుచున్
శూలింజేరఁగఁబోయి యిట్లు ప్రభవిష్ణుం డైనవిష్ణుం డనున్ ౪౦౫

కం॥ "ఎల్లలోకత్రితయము భూతేశా ! కాలికేయపూర్వామరశౌ
ర్యాతిశయముచేతం బరిభూతంబగు తేజువోఁగఁగిపోయెడుఁగాన౯ ౪౦౬

చం॥ ధరణికి నేగి యెల్లరముఁ దద్దనుజావళి నెల్ల నిప్పుడే
పొరిగొనకున్న లోకములు పూర్తిగ నాశనమొందు'' నంచుఁ ద
ద్దిరిశుఁడు నింద్రుడున్ సురలుఁ దీక్ష్ణతరాయుధపాణులౌచు స
త్వరముగ నేగుదేరఁగను దత్కమలాక్షుఁడు ధాత్రికిం దిగెన్. ౪౦౭

చం॥ పదపడి సర్వదైత్యులు సుపర్వులువచ్చుట చూలకించుచున్
దదభిముఖంబుగాఁగ వెసఁ దారును జేరి పోరొనర్పఁగన్,
గదనము సాగెనంత నిరుకక్షులవారికి ఘోరమౌచుఁ, బె
ల్లొదవె భయంబు వారిదరుయుద్ధము సేయ జగత్త్రయంబునన్, ౪౦౮

కం॥ పిదపం గాలప్రభుఁడను పెదరక్కసుఁ డుక్కుమిగిలి భిదురకరుండై
యెదురుటను నిలఁబడి నింద్రుని గదిసి హసించుచును మేఘగంభీరోక్తిన్ ౪౦౯

చ॥ ఒకనికతాన నార్ద్రిపెంపు గొల్లవు మంచి నదీయ జాతికిం
తకువతఁడెట్లు లేపురినసూయ తజ్జతఁగాంచు చరించె నట్లు యే
మొకని నికారకుల్లకుల నూనెదనెల్లరి; మూనియోహరి
ప్రకట తరాంఘ్రిపూజలకుఁ బాల్పడమిందొక దోసమందునే?॥
చ॥ ఇటు కటురీతి గాఁ బెనఁగు పిట్టలపుం జెనుపాను సేయు దూ
రటనము సభ్యులెల్లరుభరమ్ముగ రోసిరి వాయుసూతి యు
త్కటరుషుఁడయ్యె, నయ్యెడలఁగాలగళుంకు నిజాశ్రితాళి లం
పటహృదయుండు భక్తజనపంతుని వారణనీడుఁ జెట్టురుఞ్॥ ౧౨
చ॥ సతతపురాణ సూరిజనసమ్మతికింగునమైనపక్క ది
కితపుపదేశముల్ నలి వెనీహనుమంతుఁ డమంతుభావ సం
గతిఁజనుటొప్పు సర్వజనకాలుని నీవవినట్టివిప్రున్
క్షితిసురుఁడొక్కరుం "డిటుల సేయుట తప్ప"ని మందలింపఁడే॥ ౧౩
చ॥ కావున నా యుదాహృతిని గైకొని కాశియుఁబట్టి మీరలా
శ్రీవరుపై దురాగ్రహము చేకొని క్రుంపుట చెడ్డతప్పు, లో
కావనశీలుఁడా హరి మహామహిమంబు నెఱుంగ శక్యమే?
మీవలెఁ దప్పుత్రోవలకు మేకొనుదుర్విషజాతికెమ్మెయిన్॥ ౧౪
తే॥గీ॥ అంతఖండితముగఁ జెప్పహరుని నూడఁ
జనవుసన్ జేసి యాసర్వజ్ఞుఁడు గణా.
నల్పకేమేమి మోహింగుచుజాతికెల్ల
మచ్చరముగల్గఁజేయు నమ్మాడ్కి నూనె॥ ౧౫
కం॥ అంత హనుమంతుఁడను నో
మంతుహరా? సాంబ! నిదుమహాసంయుక్రుపా
దంతురితైశ్వర్యధురా
వంతము లీపాము లురకవంగునె? నుమలన్॥ ౧౬
శా॥ ప్రత్యక్షమ్మునఁగాని లోఁగ రిల సత్ప్రాజ్ఞల్ ; హరిందూజ యా
కాత్యాయన్యధినాధ? కీడ్వడిన వేదప్రోల్ దృశ్యమానట్లుగాఁ

బ్రహ్మోక్తిఁ జి ప్రదర్శనంబొనరుపః బాలల్యాలుటల్ మాని యీ
వ్యత్యస్తోక్తులువీడి శ్రాగుపడి సంభావింత్రు రయ్యుద్ధ్యాతుల్ ॥ ౫౬

ఉ॥ ఓ ? నదిబాగు బాగెగసెయె నాహానమాంతుని మూలుకోట శిఖరం
డా నగజామనోహరుని యంతరమున్ గనిపెట్టి వెంటనే
ధీనిధి నందికేశ్వరుఁడు తెయ్యుతికత్తికి యంచు నుర్దల
ధ్యానమొనర్చి దిగ్గజవితానముగుంపులు గూడ "ఝు" ల్లనన్ ॥ ౫౭

ఉ॥ నాందిపఠించె సూచన గనంబడఁ జేన్ శిశుపాలదుర్వచః
క్రందనముల్ వినంబడిన క్రైవడి సభ్యులకెల్లఁ దోఁచె న
స్పందయశుండు ధర్మజుఁడు శౌరికి నర్ఘ్యమొసంగు సత్కథా
చందనవల్లికా కుసుమసౌరభసార భరంబు వెల్వడన్ ॥ ౫౮

(ఇది ప్రస్తావన)





పాండవరాజసూయము

(అంత సహదేవుఁడు సాట్టహాసముగాఁ బ్రవేశించును)

సహ॥ (స్తుతి నభినయించి)

శా॥ వామంబీచరణంబు వానితలపై వర్తింపఁగాఁ జేయుఁదా
సీమై నీసహదేవుఁ డెవ్వఁడు వృథాహేయమ్ములన్ గూసి స
ర్వాపేయున్ జగదీశ్వు గోపతిని సత్యాలంబి నర్ఘ్యప్రదా
నామాన్యుండని ప్రేలునో మురల సవ్యాజాంతరంగమ్ముతో ౧

శిశుపాలుఁడు॥ (ప్రవేశించి సవ్యంగ్యస్మితముతో)

మ॥ మరలన్ జెప్పినఁగాని నీచెవులకున్ మామాట విస్పష్టమై
చొరఁబోదొక్కొ? సురాపగాసుతుబలెన్ జూపుల్ చెవుల్ నీకు మం
ధరభావంబు వహించెనోటు? మరలన్ వాక్రుత్తు నట్లేని నీ
చరణం బెట్టివొ? చూపు, నీచరణనాసారంబు వారించెదన్ ౨

సహ॥ (సక్రోధాట్టహాసముతో)

మ॥ మరలన్ బ్రేలుచుటంటి ప్రేలుము జగన్మాన్యున్ మునిధ్యాంధ్యన
ధ్వరరూపున్ హరి నే తదన్యునిగ; నీతప్పంబ్రలాపమ్ము రూ
పఱ నీమస్తక మస్మదీయచరణధ్వస్తమ్ముగావించి నిన్
బురికొల్పన్ బ్రయతించు రాజులకు నుద్బోధింతు సద్బుద్ధులన్ ౩

శిశు॥ (కొండొకసమీపించి)

మ॥ ఇదిగోఁ జక్కఁగవిన్ము చెప్పెదను బూరీనింపు పేరోలగం
బెద నిందేసి గణింప కొక్కచెనఁటున్ హీనున్ దురాచారు న
ర్మమ గోపాలకు నగ్రపూజ్యునిగ సంభావించినా రిప్పు; డే
మఁ దితోకొక్కవచియించు మాటలపయిన్ మోమోటమున్ జూపుదున్॥

క॥ మరలఁ జెప్పిన నిట్టుల్
మరలఁ మరలఁ వచింతు మరలవచింతుఁ
మరలఁ మరలఁ మరలఁ
మరలఁ వచియింతు నీకుసుగంటిమి గింజుఁ॥ ౫

సహ॥(తీవ్రకోపముతో నెడమకాలు పైకెత్తి కుడికాలుతో దొక్కుచు)

మ॥ ఇదె; నీనాలుకచీల్తు నిద్ధరగా? శిరం బీకాలమర్దింతు దు
ర్మదమాణింతుమఱొక్క పూజ్యునవఁడుఁ దాఁ నుంచితుల్ క్రొలుటల్
వదలింతుఁ గులువా? యటులువు నీ వాచాలకత్వమ్మదే!
తునుముట్టింతు జగజ్జనార్చితుఁడు నిందింపఁ జెట్టు లోతుంటరీ॥ ౬

అంత ధర్మజాదిపాండవులు ను భీష్ముఁడును బ్రవేశింతురు)

ధర్మ॥ (సహదేవుని మధ్యమార్గమున నాపి నెమ్మదిగా)

ఉ॥ ఎంతయు శాంతభావమున నిక్కువనాఁడఁగునకు నింతగా
స్వాంతము మార్పు చెందుటకు శౌరినిరాకరణంబు హేతువౌ
చెంతు నటేనియుఁ మనకు నెమ్మిఁ గోపము పిల్చెట్టి భూ
కాంతులమీఁద; వారొకటఁగష్టపుసమ్మతి మానరేనియుఁ॥ ౭

తమ్ముఁడా? వారతిథులు, మన మాతధేయులను. కావున శాంతింపుము (శిశుపాలుదిక్కు) రాజవరా? నాయీమాటలు లాలింపుము.

ఆ॥ వె॥ సకలధర్మవేది యష్టమపుత్రుని
యనుమతమునఁ జేసి యర్ఘ్య మిచ్చి
తున కొసంగినార మనఘ! యెదురులకయ్య?
యురక దూఱఁదొడఁగి యోర్వఁబడిటి॥ ౮

శిశు॥ [ఎక్కసక్కెముగా]

ఉ॥ చాలునుజాలు గొల్లసికి సత్కృతిఁ జెప్పెడి భీష్ము తెల్వి, నీ
బాలిశతాపరిసంగమును; భార్గవులెల్లగు ని న్నుదారస

చ్ఛలుడుగా గణించి యిటు జేసినదానికి బుద్ధిచెప్పి తే
గోలయు నీవొనర్చుపని కూడదు నా కెవ సమ్మతించునే?॥

(కోపతిరస్కారములతో)

శా॥ నాచాడత్తను రుక్మిణింగొనియె నన్వంచించి యీగొల్లవాఁ
డీచార్యత్వమును భీష్ముఁ డేగతిని సత్కృత్యమ్ముగాఁ జూచెనో?
ఛీ? ఛీ? యీసభనుండఁగూడదు యశశ్శ్రీమానధన్యుల్ నృపుల్
కాచంబుల్ మణిగా గణింతురటె సత్కారంబె వండొప్పెడిన్॥

(అని మరలిపోవుచు) ఓహో! సమానమహితులగు నో రాజకుమారులారా!

శా॥ జారుల్ చోరులు బ్రహ్మవేత్తలిచటన్; సత్కారము వ్వారికే
ప్రారంభంబున నయ్యెడిన్ దరిదింప బ్రాహ్మణవిపాలకుల్
గానర్పిచ్చలు, కాలఁగాఁ దిరుగువత్యన్ మన్నలాలింత్రెవు, నిం
హుంరత్వమ్ములు కాల్పనే? కదలుఁ డిచ్చోనిల్వ నగ్గ్యోడిట॥

(అని తోడిరాజ సభవిడిచిపోవుచుండఁగా)

ధర్మ॥ (వెంటఁబడి సగౌరవముగా నాపి)

ఉ॥ వీటికిఁ దటాలునఁ గృష్ణపూజకు లకెల్లఁ దొరల్ మునుకలన్
గాటపుఁగోపముల్ దగునె? గమకించుచు నిట్లు వెయ్యుయ్యా? యే
వాటియుఁగాదు కృష్ణుఁడని వచ్చి పదంబులు సూచ్చి యీసభా
వాటమునన్ విచారణము వాక్యముచే వినవచ్చునయ్యగో! ౧౨

నీపాదమే ప్రాజ్ఞసమ్మతముగునేని మాకొనర్చిన తప్పిదమ్ము సవరించుకొందుము. లేదా? నీవే యిటులొనర్పవచ్చును. కొండొక కోపము శమింపుము.

భీష్ము॥ (సమందస్మితక్రోధముతో) ధర్మజా! యేమిటికి వానిని నట్లు బతిమాలెదవు.

చ॥ ఎఱుఁగుదువా యితఁడు కృష్ణు జగదీశ్వరుఁ; సత్త్వపరాక్రమాదికం
బెఱుఁగుదు, నృపప్రజమ్మునకు నెల్ల నసూయజనింపఁ జేసినన్

బొరిఁగొనవచ్చునంచు మది బోలెఁడుకోరిక వానికున్న దీ
శ్వరుని ద్రివిక్రముఁ జెనఁకువాఁ డెవఁ డీనరపాలపాళిలో॥ ౧౩

అంతటిమురద్విష్టవంతుం డెవ్వాఁడేని యున్న "సహేంద్రతక్షక" న్యాయమ్ము ననుకరింతురు, నీ వీశూరమ్మన్యు నేల యనునయించెదవు?, వీఁడు నీవంటివారి యనునయమ్ములకుం దగఁడు విరమింపుము.

శిశు॥ (పండ్లుగొఱుకుచు)

శా॥ ఏమో? పిరికెను నీకతానఁ జెడె నేఁ డీరాజసూయంబు; నీ
మోమోటమ్మునఁ గాదె గొల్లని నెగిన్ బూజించె నీతేఁడు; నా
ర్యామేయుల్ జగదేకధన్వులు యశోవంతుల్ ధరాకాంతు లీ
సామాన్యార్చకు నైఁనుకెట్టు లరరే? చర్చించి వాకుత్తువే॥ ౧౪

భీష్ముఁడు॥ (శిశుపాలుని కుత్తుకఁ బట్టఁబోఁగా)

సహ॥ (భీష్ముని సగౌరవముగా వారించి) తాతా? యీపశుప్రాయుం గుఱించి మీ రించుకయుఁ బ్రత్యుత్తరమీకుండ విదేమి మ్మర్థించెద, వీనికిం దగిన ప్రాయశ్చిత్తమ్మునకెల్ల మదీయ వామచరణమే పూఁటపడియున్నది. (శిశుపాలుదిక్కు మొగమై నుండిపడి)

మ॥ పరమాత్మశిరోమణీ? త్రిజగతీవంద్యుండు కృష్ణుండు భూ
వరవర్గమ్మున నగ్రపూజ్యతకు నై పాత్రుండు గాఁడేమి? నా
చరణం బీనుడి పిల్లనీకు నిపుడే సద్బుద్ధి చెప్పన్ శిరో
భరమ్లనంతనదీటి బాగుపడెదో వాచాటవారాగ్రణీ? ౧౫

(సభ్యులకెల్లఁ దనయెడమకాలిం జూపుచు)

శా॥ ఈవృక్కుండవె కాదనన్? యిచట నింకే పార్థివుండేని యీ
శ్రీమాసార్చన మేపగించునో? యిదే శీర్షంబు మద్వామపా
దావాసంబగు వాని, దం చెఱుఁగు మారా! భీష్మునల్లంత వా
"దేవంకార్య" మనక యజించితిమి నీవేపాటి? మూర్ఖాగ్రణీ?॥ ౧౬

(తెరలో)

శా॥ మేలోహో? కడుమేలు? మేలు? త్రిజగన్మిత్రుండవై తీవు నీ
బాలన్ బూజ యొనర్పనప్పటి మిదే పూజార్హు దాశార్హు నీ
నాలోచించితి వృద్ధసమ్మతిగ నీ కాయు ర్యశో ధీ బల
శ్రీ లెల్లప్పుడు వృద్ధిఁ జెందుత జగత్క్షేమంబు దైవారఁగన్॥ ౧౮

(సహదేవునిపై పుష్పవృష్టి గురియును)

నారదుఁడు॥ (పటాక్షేపముగాఁ బ్రవేశించి)

ఉ॥ చక్రనికృత్యముల్ దెలిపి జన్మము సార్థకమై ఫలించు న
త్పక్కని ద్రొక్కి తీవు కులవర్ధన! యో సహదేవ? శౌరికిన్
మ్రొక్కనికట్టిడుల్ జనులు మక్కున నూఁపిరిగల్గియున్ మృతుల్
నిక్కము చెప్పితిన్ వినుము నీహరిభక్తికి సంతసించితిన్॥ ౧౯

[నిష్క్రమించును]

(తెరలోఁ గలకలము)

ధర్మ॥ (విని భీష్ము నుద్దేశించి)

శా॥ తాతా? కంటివె రాచమండలము మాత్సర్యప్రవృత్తిసంతానవి
స్ఫీతంబై మఖవిఘ్నముల్ సలుపఁగాఁ బెన్మోతలన్ మ్రోఁగుచున్
దా తేనెంచెడిఁ జేదిభూమిపతికిన్ దోడ్పాటు; నేమందువీ
వీతివ్రాతల మెట్లు శాంతిగనునో? యుక్తే విచారింపవే॥ ౧౭

చ॥ పిలిచినవచ్చి రెల్లపృథివీపతు; లందఱుఁ బూజనీయు ల
వ్వల శిశుపాలుహేతువున వైరము చేయుట, నారలెంతగా
నలిగిన నాతిథేయులకు నల్గుట యుక్తముగాదు శాంతికిన్
గలతెఱఁ గూహచేసి మఖకార్యసమాప్తికిఁ ద్రోవచూపవే? ౨౦

భీష్ము॥ (నిర్లక్ష్యముగా)

ఉ॥ వింటిని చైద్యు నాఁతగొని వేదుఱులట్టులు ప్రేలుచున్న యా
తుంటరి రాచమండలపు దుర్వచనమ్ములు; కృష్ణసింహ మె
ప్పంటికి నిద్రమేల్కనునొ? వాగెడి నీభవకంబులంత కా
వంట యొకింత గర్జిలిన తక్షణమే సకలంబు తగ్గెడిన్॥ ౨౧

శిశు॥ (స్వధర్మస్థితను తో) ధర్మజా! నీకిన్ని యుపహాసనివాఁడనయ్యు నీతో
త ముదుకఁ డనయును నీ కెంతపోఁగు చేసికొన్నను కామునమ్ముల ... తన
నొప్పింపఁగలుట లేదె నీయందిరాజలోకమెల్ల స్నిగ్ధమ్ము ... టకట తెంబు
నీధర్మవర్తనంబు కాని, నీతమ్ముల బలసారక్రమమ్ముల గాన్పు నకిల రాజలో
కపిశ్వాస్యమ్ముగ నీసౌభాగ్యతారత కీర్తిన్ములు వేఱుప్రాణమై సుఖించుచున్న
మాన్యపాదించు చున్నవాఁడను, (భీష్ముఁదికైగ)

ఉ॥ ఏనొకబ్రహ్మచారిని యొంతయుఁ బొంగెడు నీదుసర్ది తో
ఖ్యానము ... ప్రభవను ... చెడమేము ధర్మవి
జ్ఞానము దంభమాత్రి సాధికమ్ముగ నిన్ను ... దూఱుటేల? ని
పినలి నాత్ముఁ బూజ్యుఁ నేగతిఁ జెప్పితి నాకుఁ జెప్పుమా॥ ౨౨

(కేలనిర్దేశించి) ఆరాచమండలమం దిరీకింపుము.

శా॥ అం దేరాచకొమారుఁ బోలఁగలఁ డయ్యుజ్ఞాతుఁ ... వైశ్వర్యపుఁ
సందర్భమ్ముల; శౌర్యధైర్యగరిమన్ చాతుర్యసౌందర్య సి
ష్యందఖ్యాతివిశేషసంపదల; ... మందుల
నిండింతే? కడువృద్ధమూర్తి ... భూపాలుర్॥ ౨౩

సీ॥ ద్రోణునికన్న ... ద్రోణాత్మజునికన్న
దుర్యోధనునికన్న ...
కర్ణునికన్న ... భోజవిభుకన్న
భగదత్తుకన్న ... కన్న
భీష్మునికన్న ... కన్నను ...
ద్రుపదికన్న సింధుభూపాలుకన్న
భూరిశ్రవునికన్న భూధరేశ్వరుకన్న
నేకలవ్యునికన్న నెవరికన్న

తే॥ గీ॥ ఘనుఁడయి ద్వైపాయనునికన్న మహాత్మ ...
నైన నీకన్న నాకన్న నన్యుకన్నఁ

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా వెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బొక రాజా పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

—:O:—

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

౧ భువనగిరి బుచ్చిపరదేశి సోమయాజులు. డిస్ట్రిక్టుమున్సిఫ్ కోర్టుక్లార్కు, గుంటూరు.

౨ భువనగిరి ముకుందరామయ్యగారు. రివిన్యూయిన్స్పెక్టరు- చందోలు.

౩ బెల్లంకొండ రామకృష్ణారావు- పమిడిపాడు.

౪ లంకా సుందరరామశాస్త్రిగారు- అంబాపురం.

౫ తాడేపల్లి సంపూర్ణలక్ష్మీనారాయణగారు- ప్లీడరు- నర్సారావుపేట.

౬ కొండుభట్ల గోపాలకృష్ణయ్యగారు- ప్లీడరు- నర్సారావుపేట.

౭ కోడవటికంటి వెంకటప్పయ్యగారు- వాల్కాటుబ్రదర్సు కంపెని సబేజంటు- నర్సారావుపేట.

౮ మల్లాది పున్నయ్యగారు. నర్సారావుపేట.

౯ శ్రీగిరిరాజు రాఘవయ్యగారు- గుండ్లపల్లి.

౧౦ లంకా వెంకట నారాయణగారు- పందిరిపాలెం.

౧౧ చించినాడ వెంకటరత్నశాస్త్రిగారు- బెజవాడ.

౧౨ కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు- భాస్కరాచార్యులు- ఏలూరు.

౧౩ నున్నా వెంకయ్యగారు- మర్చంటు- ఏలూరు.

౧౪ కంచిరాజు శంభయ్యగారు- కరణం మల్లారెడ్డిగూడెం.

౧౫ కొండపల్లి సుందరరామయ్యగారు- కరణం- వేమవరం.

౧౬ కన్నెకంటి ప్రభులింగాచారిగారు- తక్కెళ్లపాడు.

౧౭ ధవళేశ్వరపు లక్ష్మయ్యగారు- పేరికెలపూడి.

౧౮ మండచిన వెంకయ్యగారు- దండమూడి.

౧౯ కే. పెద్దసుబ్బారెడ్డిగారు- ల్యాండులార్డు- లద్దగిరి.

౨౦ ముమ్మడి కుప్పుస్వామిగారు- ట్రైనింగుస్కూలుమాష్టరు- చిత్తూరు.

౨౧ పుర్రి రామయ్యగారు- పేరికెలపూడి.